ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 12-01-2026 సంపుటి : 1 సంచిక :205 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## కులమతాలకు అతీతంగా ఆలోచించాలి

### వైద్యులతో పవన్ ముఖాముఖి

- గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలి
- వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలి
- విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలి
- కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారు
- వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలి
- డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలి
- కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోంది
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు

2లో

**కాకినాడ:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తున్నారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు.



బ్రిడ్జిని పరిశీలించిన పవన్...



## పోలవరం-నల్లమల సాగర్‌కు నిధులివ్వండి

### కేంద్రానికి పయ్యావుల వినతి

- రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలి
- విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి
- రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి
- సాస్కి పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలి
- ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి
- రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి

**దిల్లీ :** రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ

..2వ పేజీలో

## నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది...

# తెలుగు ప్రజలే..!!

### రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుంది

- మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి
- రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ
- ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు
- కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం
- రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యం.. నీటి విషయంలో రాజీపడేది లేదు..
- జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరు..
- లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయి
- ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం
- వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం
- దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం..
- రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తాం : చంద్రబాబు

2లో



**అమరావతి:** నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టి పనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. లండన్ సహా

## ఏపీలోని మహిళలందరికీ...


# గుడ్‌న్యూస్..!!

ఏపీలోని మహిళలందరికీ సీఎం చంద్రబాబు శుభవార్త అందించారు. త్వరలో ఇంటి నుంచే రుణం పొందే సదుపాయం కల్పించనున్నారు. ఇందుకోసం ఓ ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నారు. త్వరలోనే ఇది అందుబాటులోకి రానుంది. దీని ద్వారా మహిళలు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు.

### అదిరిపోయేలా సంక్రాంతి కానుక..

- త్వరలో ఇంటి నుంచే రుణం పొందే సదుపాయం
- ఇందుకోసం ఓ ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నారు
- త్వరలోనే ఇది అందుబాటులోకి రానుంది
- మహిళలు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు
- ఏపీలో 1.13 కోట్ల మంది సభ్యులు పొదుపు సంఘాల్లో ఉన్నారు
- మహిళల అకౌంట్లో డబ్బులు ఉండటం వల్ల త్వరగా రుణాలు వస్తాయి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2లో



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొదుపు సంఘాల సభ్యులకు ఏపీ సీఎం చంద్రబాబు శుభవార్త అందించారు. సంక్రాంతి సందర్భంగా మహిళా ద్వాక్రా సంఘాలకు గుడ్‌న్యూస్ తెలిపారు. ఇక నుంచి పొదుపు సంఘాలకు ఆన్‌లైన్‌లోనే రుణాలు అందించనున్నారు. ఈ సదుపాయం త్వరలో అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. ఇందుకు తగిన ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్ సిద్ధం చేస్తున్నామని, ఇక నుంచి మహిళా సంఘాలు సులువుగా లోన్ తీసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం మహిళలకు లోన్ కావాలంటే బ్యాంకుల చుట్టూ తిరగాల్సి ఉంటుంది. అందుకు కావాల్సిన డాక్యుమెంట్లు అన్నీ సమర్పించి లోన్ తీసుకోవాలంటే చాలా ఆలస్యమవుతోంది.

**ఇంటి వద్ద నుంచే రుణ సదుపాయం...**

కానీ త్వరలో డ్రాక్వా మహిళలు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన సమస్య ఉండదు. ఇంటి వద్ద నుంచే మొబైల్ ద్వారా రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ తర్వాత ఆన్‌లైన్‌లోనే ప్రభుత్వం రుణ సదుపాయం అందించనుంది. ప్రభుత్వం స్త్రీ నిధి, ఉన్నతి వంటి పథకాల ద్వారా ద్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణం అందిస్తోంది. ఇక నుంచి ఈ పథకాల ద్వారా రుణాలను ఆన్‌లైన్ ద్వారానే పొందవచ్చు. ఇప్పటికే ద్వాక్రా మహిళలకు స్మార్ట్ ఫోన్లు అందించడంతో పాటు మన డబ్బులు -మన లెక్కలు అనే యాప్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా మహిళలు తమ సంఘానికి సంబంధించిన లెక్కలు చూసుకోవచ్చు. తాము తీసుకున్న లోన్ వివరాలతో పాటు

## కరువు సీమలో....

# కాసుల పంట..!!

### ఏడాదికి రూ.2 కోట్ల ఆదాయం.. ఆనందంలో రైతన్నలు

డబ్బులు చెట్లకు కాస్తున్నాయా అనే సామెతను నిజం చేశాడు ఓ రైతు
మార్కెట్లో దానిమ్మకు గిట్టుబాటు ధర ఆశాజనకంగా ఉండడంతో
రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి
ఇటు దిగుబడి, అటు ధర రెండు పెరగడంతో రైతులు మొహాల్లో
ఆనందం వెల్లివిరుస్తోంది

డబ్బులు చెట్లకు కాస్తున్నాయా అనే సామెతను నిజం చేశాడు ఓ రైతు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడంలేదని ఎంతో మంది రైతులు నష్టపోతుంటే.. ఓ రైతు 15 ఎకరాల్లో దానిమ్మ పండించి ఏకంగా రెండు కోట్ల రూపాయలు సంపాదించాడు. రాయలసీమలో కరువు జిల్లాగా పిలవబడే అనంతపురం జిల్లాలో దానిమ్మ రైతు కోట్లు సంపాదించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ గా పిలవబడే అనంతపురం జిల్లాలో ప్రస్తుతం దానిమ్మ పంట సిరులు కురిపిస్తోంది.

అనంతపురం జిల్లాలో కొద్దిరోజుల క్రితం అరటిపంట టన్ను వెయ్యి రూపాయలకు



కూడా కొనడం లేదని.. అరటి రైతులు తమ పొలాల్లో పండిన అరటి గెలలను రోడ్డు పక్కన పారబోసి. అరటి చెట్లను తొలగించిన దృశ్యాలు అరటి రైతుల దయనీయస్థితిని తెలియజేసింది. కానీ అదే అనంతపురం జిల్లా రాప్తాడు మండలం రామినేపల్లి గ్రామానికి చెందిన రైతు కృష్ణారెడ్డికి దానిమ్మ పంట ఈ ఏడాది కోట్లు

..2వ పేజీలో

# కరువు సీమలో కాసుల పంట..!!

(మొదటిపేజీ తరువాయి) కురిపించింది. 15 ఎకరాల్లో దానిమ్మ పంట వేస్తే ఏకంగా రెండు కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఇది స్థానిక రైతులందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. మార్కెట్లో దానిమ్మకు గిట్టుబాటు ధర ఆశాజనకంగా ఉండడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇటు దిగుబడి, అటు ధర రెండు పెరగడంతో రైతులు మొహాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది



**దానిమ్మ రైతులకు మంచి రోజులు..** అనంతపురం దానిమ్మ రైతులకు మంచి రోజులు వచ్చాయి. ఇంతకాలం భారీగా పెట్టుబడులు పెట్టి పంటలు పండించినా సరైన ధరలు లేక ఇబ్బందులు పడుతూ వచ్చిన రైతులకు ఇటీవల పెరుగుతున్న ధరలు ఆసరనిచ్చాయి. మూడు నెలల క్రితం టన్ను ధర రూ.50వేల నుంచి రూ. 60వేల వరకు ఉంటే.. ప్రస్తుతం టన్ను దానిమ్మ ధర 2 లక్షల రూపాయల వరకు పలుకుతోంది. అంటే కిలో సుమారు 200 రూపాయల వరకు పలుకుతోంది. దీంతో గతంలో పెట్టుబడులకు చేసిన అప్పులను తీర్చుకోవచ్చని రైతులు ఆశిస్తున్నారు. అయితే పోయిన ఏడాది రామునేపల్లికి చెందిన రైతు కృష్ణారెడ్డి కుటుంబం ఇదే దానిమ్మ పంటలో కోటి రూపాయలు అర్జిస్తే.. ఈ ఏడాది ఏకంగా రెండు కోట్ల వచ్చాయి.

**పెరిగిన సాగు...** దీంతో గత ఏడాది కంటే ఈ సారి దానిమ్మ సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఏడాది 13 వేల ఎకరాల్లో దానిమ్మ సాగు ఉండగా ఈ ఏడాది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15,381 ఎకరాలకు చేరింది. అనంతపురం నేల దానిమ్మ సాగుకు అనువైనది కావటంతో సాగు విస్తీర్ణం పెరిగిందని. తక్కువ నీరు, ఎర్ర మట్టి నేల అధికంగా ఉండటంతో దానిమ్మ సాగుకు అనుకూలంగా మారాయని రైతులు చెబుతున్నారు. అలాగే పంటను తెగుళ్ళను, బ్యాక్టీరియా బారిన పడకుండా జాగ్రత్తగా సాగు చేయడం వల్లే కోట్లు సంపాదించామంటున్నారు రైతులు.

### నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది

# తెలుగు ప్రజలే..!!

(మొదటిపేజీ తరువాయి) ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.

# ఏపీలోని మహిళలందరికీ గుడ్‌న్యూస్..!!

(మొదటిపేజీ తరువాయి) పాటు ఇప్పటివరకు చెల్లించిన లావాదేవీలు, చెల్లించాల్సినవి అన్నీ చూసుకోవచ్చు.

**ఏపీలో 1.13 కోట్ల పొదుపు సంఘాలు..** ఇక వడ్డీ వివరాలను కూడా మొబైల్ ద్వారా యాప్ సాయంతో డ్వాక్రా సంఘాల్లోని ప్రతీ మహిళ చెక్ చేసుకోవచ్చు. లోన్ లెక్కలు తెలుసుకోవడానికి బ్యాంకులు చుట్టూ తిరగాల్సిన పని దీని వల్ల తప్పుతుంది. ఇక త్వరలో తీసుకురానున్న ప్లాట్‌ఫామ్ వల్ల రుణ ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీలో 1.13 కోట్ల మంది సభ్యులు పొదుపు సంఘాల్లో ఉన్నారని, వీరి ద్వారా ఇప్పటివరకు రూ.26 వేల కోట్ల నిధులు సమీకరించబడినట్లు తెలిపారు. ఈ విజయానికి మహిళలను సీఎం చంద్రబాబు అభినందించారు. ఇక కొత్త డ్వాక్రా గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్ కింద ఇటీవల ప్రభుత్వం ఒక్కో గ్రూపు అకౌంట్లో రూ.15 వేల చొప్పున జమ చేసింది. వీటిని ప్రభుత్వం వెనక్కి తీసుకోదు. మహిళల అకౌంట్లో డబ్బులు ఉండటం వల్ల త్వరగా రుణాలు వస్తాయని, అందులో భాగంగానే వీటిని జమ చేసినట్లు పేర్కొంది.

### కోట్ల లాభం వస్తదని ఉన్న డబ్బంతా పంపిన మాజీ ఐపీఎస్ భార్య..

# చివరకు ఊహించని షాక్..

పెట్టుబడుల పేరిట సైబర్ నేరగాళ్లు మరోసారి భారీ మోసానికి పాల్పడ్డారు. ఈ సారి వారి వలలో చిక్కింది మాజీ ఐపీఎస్ అధికారి భార్య. స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్‌లో అదిరిపోయే ప్రాఫిట్స్ వస్తాయని నమ్మించి, దాదాపు రూ.2.58 కోట్లను సైబర్ మోసగాళ్లు కాజేశారు. బాధితురాలి భర్త గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన అధికారిగా తెలుస్తోంది. తొలుత స్టాక్‌మార్కెట్ పెట్టుబడులపై చిట్కాలు అందిస్తామంటూ సైబర్ నేరగాళ్లు వాట్సప్ ద్వారా మెసేజ్‌లు పంపారు. ట్రేడింగ్‌పై అవగాహన లేకపోవడంతో బాధితురాలు తన భర్త మొబైల్ నంబర్‌ను కూడా ఆ వాట్సప్ గ్రూప్‌లో యాడ్ చేయించారు. అనంతరం 500 శాతం వరకు లాభాలు వస్తాయని ఆశ చూపించారు. ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అంటూ నమ్మించేందుకు నకిలీ సెబీ డాక్యుమెంట్స్ కూడా పంపించారు. వారి మాటలను నమ్మిన బాధితురాలు డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు వరుసగా ఇన్వెస్ట్‌మెంట్స్ పెట్టారు. మొత్తం 19 లావాదేవీల ద్వారా రూ.2.58 కోట్ల వరకు చెల్లింపులు చేశారు. కొంతకాలం తర్వాత పెట్టుబడులు నిలిపివేయడంతో, సైబర్ నేరగాళు మళ్లీ డబ్బులు పెట్టాలని ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. మరింత పెట్టుబడి పెట్టకుంటే ఇప్పటి వరకు పెట్టిన మొత్తం నష్టపోతుందని బెదిరించారు. ఈ దశలోనే మోసపోయినట్టు గ్రహించిన బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. పెట్టుబడుల పేరిట జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# కులమతాలకు అతీతంగా ఆలోచించాలి

(మొదటిపేజీ తరువాయి) కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.



### దాడుల్లో దొరికిన పందెం కోళ్లను

# కోసుకు తిన్న పోలీసులు..

**సాధారణంగా నేరం, గొడవలు జరిగినపుడు.. నిందితులను కోర్టులో హాజరు పరచడం పోలీసులు విధి. ఒక్కోసారి కేసులతో సంబంధం ఉన్న జంతువులు, పక్షలు కూడా అరెస్ట్ చేసి కోర్టుకు తీసుకెళ్తారు. తమ దాడుల్లో దొరికిన పందెం కోళ్లను పోలీసులు ఏం చేశారో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.**



సంక్రాంతి పండుగ వేళ తెలుగు రాష్ట్రాల్లో కోడి పందేలు జోరుగా జరుగుతాయన్న విషయం తెలిసిందే. ఇది ఇల్లీగల్ అయినప్పటికీ.. సంప్రదాయం పేరుతో పందెం రాయుళ్లు కొనసాగిస్తూనే ఉం టారు. ప్రధానంగా ఆంధ్రాలో పందాలు బాగా జరుగుతాయి. తెలంగాణలోనూ పలు ప్రాంతాల్లో పందేలు నిర్వహిస్తూ ఉంటారు. అలానే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పందెంలో పాల్గొనే కోళ్లను పెంచుతుంటారు. వీటితోపాటు అక్కడక్కడ కోడి పందేల నిర్వహన జరగుతుంటుంది. తాజాగా నల్లగొండ పట్టణ శివారులో కోడి పందేలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి.. నాలుగు పందెం కోళ్లను పట్టుకొని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అయితే పోలీసు స్టేషన్‌లో పందెం కోళు మాయమయ్యాయి. బాదం, కాజు, పిస్తా వంటి బలవర్ధకమైన ఆహారంతో పెరిగిన కోళ్లపై పోలీసులకు మనసు పడింది. ఇంకేముంది ఆ పందెం కోళ్లను పోలీసులు వండుకొని తిన్నారట. ఆ పందెం కోళ్లకు మార్కెట్‌లో 60 వేల రూపాయల ధర పలుకుతుందట. పందేల కోసం దాదాపు ఏడాది నుంచి వాటికి తర్ఫీదు ఇస్తూ.. మంచి క్వాలిటీ ఫుడ్ అందిస్తూ పెంచారు. అలాంటి కోళ్లు పోలీసు స్టేషన్‌కు వస్తే.. పోలీసులు వండుకొని తినడం చర్చనీయాంశంగా మారింది. అయితే టూ టౌన్ పోలీసులు మాత్రం పందెం కోళ్లను కోర్టుకు అప్పగించామని చెబుతున్నారు. కోర్టు వేసిన వేలంలో అధికారికంగా పాల్గొని.. 3050 రూపాయలకు కొనుగోలు చేశామని అంటున్నారు. తాము ఎలాంటి తప్పు చేయలేదన్నది పోలీసుల వెర్షన్. అయితే కోళ్ల వేలం సంగతి సాధారణ జనం ఎవరికీ తెలియకపోవడం కొసమెరుపు.

### సినిమా టికెట్ ధరల పెంపునకు నేను..

# అనుమతి ఇవ్వలేదు: మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్:** రాష్ట్రంలో గతంలోనూ, ప్రస్తుతం సినిమా టికెట్ ధరలు పెంచేందుకు తాను ఎప్పుడూ అనుమతి ఇవ్వలేదని తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (ఖశీఎఫ్‌అతీవఃఎ ఎవఅఙ్ =వఃఎ) స్పష్టం చేశారు. శనివారం ఆయన పలు అంశాలపై విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా వస్తున్న సినిమా టికెట్ ధరల పెంపు అంశంపై విలేకరులు ఆయన్ని ప్రశ్నించారు. ఇందుకు ఆయన సమాధానమిస్తూ సినీ ఇండస్ట్రీని పట్టించుకోవడం మానేశానని తెలిపారు. "సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించు కోవడం మానేశాను. 'పుష్ప2' తర్వాత బెనిఫిట్ షోలు, సినిమా టికెట్ ధరలను పెంచమని నా వద్దకు రావొద్దని చెబుతూనే ఉన్నా. ఆ మధ్య వచ్చిన రెండు సినిమాలు, తాజాగా వచ్చిన సినిమా, సంక్రాంతికి రాబోయే చిత్రాలకు సంబంధించి ఏ ఫైలూ నా దగ్గర రాలేదు. అప్లికేషన్ పెట్టుకోవద్దని నేనే చెబుతున్నా. నన్ను ఎవరూ కలవడం లేదు. సంధ్య థియేటర్ ఘటనలో ఒక మహిళ చనిపోయింది. ఎందుకు పర్మిషన్ ఇచ్చానా?అనిపించింది. సంఘటన జరిగిన వెంటనే ఆస్పత్రి వాళ్లు, డీఎంహెచ్‌వో తదితరులతో మాట్లాడి, ప్రతీక్ ఫౌండేషన్ తరపున రూ.25లక్షల చెక్ ఇచ్చాను. అప్పటికి నిర్మాత కూడా ఎవర్నీ పంపలేదు. ప్రభుత్వం నుంచి డబ్బులు విడుదల కావాలంటే ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ప్రమాదంలో గాయపడిన అబ్బాయిని పెంచి, చదివిస్తానని ఆ తండ్రికి హామీ కూడా ఇచ్చాను" ఇక తెలంగాణలో బెనిఫిట్ షోలు, టికెట్ ధరలు పెంచబోమని ఆ మరుసటి రోజే అసెంబ్లీలో చెప్పాను. ఆ మాటకు కట్టుబడి ఇప్పటివరకూ ఒక్క సంతకం కూడా పెట్టలేదు. నల్గొండకు సంబంధించిన అభివృద్ధి పనులు చూసుకుంటూ, వాటిని సమీక్షంచుకుంటూ రాత్రే వచ్చాను. నేను సినిమా పరిశ్రమపై దృష్టి పెట్టదలుచుకోలేదు. సమస్యలు పరిష్కరించాలని కార్మికులు వస్తే, పేద కళాకారుల విషయంలో మాత్రమే నేను జోక్యం చేసుకున్నా. అంతే తప్ప, రేట్లు, బెనిఫిట్‌లకు సంబంధించి ఎలాంటి సంబంధం లేదు. టికెట్ ధరల పెంపు గురించి వస్తున్న జీవోలకు నాకు ఎలాంటి సంబంధం లేదు" అని అన్నారు.



### ఏపీ ప్రజలకు అదిరిపోయే

# సంక్రాంతి గిఫ్ట్..

#### భారీగా తగ్గనున్న కరెంట్ ఛార్జీలు..

**ఏపీలోని సామాన్యులు ఊరట చెందే నిర్ణయం కూటమి ప్రభుత్వం తాజాగా తీసుకుంది. దీని వల్ల ఏపీలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గనున్నాయి. మార్చి నుంచి కరెంట్ ఛార్జీలు తగ్గనుండగా.. రాబోయే మూడేళ్లల్లో మరింత తగ్గింపు జరగనుంది. దీనిపై చంద్రబాబు ప్రకటన చేశారు.**




సంక్రాంతి పండుగ వేళ ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు భారీ గుడ్‌న్యూస్ చెప్పారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తూ కీలక ప్రకటన చేశారు. త్వరలో ఏపీలో కరెంట్ ఛార్జీలు మరింత తగ్గించనున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. మార్చిలోగా కరెంట్ ఛార్జీలు మరింత తగ్గుతాయని, దీని వల్ల ప్రజలపై భారం తగ్గనుందని తెలిపారు. రాబోయే మూడేళ్లల్లో ఛార్జీలు మరింత తగ్గించనున్నట్లు ప్రకటించారు. ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ అందించడం తమ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఛార్జీలు పెంచమని, ఇంకా తగ్గిస్తామంటూ ప్రకటించి సీఎం చంద్రబాబు ప్రజలకు శుభవార్త అందించారు.

**మార్చి నాటికి 10 పైసలు తగ్గింపు...** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. మార్చి నాటికి విద్యుత్ ఛార్జీలు యూనిట్‌పై మరో 10 పైసలు తగ్గించనున్నట్లు ప్రకటించారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు యూనిట్ విద్యుత్ ధర రూ5.19గా ఉంది. తమ ప్రభుత్వం ప్రస్తుతం తగ్గించి రూ.4.90కు తీసుకొచ్చిందన్నారు. మూడేళ్లలో యూనిట్ విద్యుత్ ధరను రూ.4కే అందించేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. 2019--24 కాలానికి చెందిన ట్రూఅప్ ఛార్జీలు రూ.4,498 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, ఈ మేరకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. దీని వల్ల విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గనున్నాయి. దాదాపు యూనిట్‌కు 13 నుంచి 29 పైసలు తగ్గనుంది. ట్రెన్ డౌన్ మెకానిజం ద్వారా ఛార్జీలను తగ్గిస్తున్నామని, విద్యుత్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

**అందరికీ బెనిఫిట్...** విద్యుత్ ఛార్జీలు తగ్గడం ద్వారా సామాన్యులకే కాకుండా వ్యాపార వర్గాలకు కూడా లాభం జరగనుంది. చిన్న పరిశ్రమలు నడిపేవారు మరింత బెనిఫిట్ పొందనున్నారు. అటువైపు రైతులకు నాణ్యమైన కరెంట్ అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం.. దీని వల్ల వ్యవసాయ రంగం బలోపేతమవుతుందని అంటోంది. తమ ప్రభుత్వం నిర్ణయాల వల్ల రాష్ట్రంలో విద్యుత్ రంగం బలోపేతం అవుతుందని, తర్వాత ఆర్థిక వ్యవస్థ కూడా మెరుగుపడుతుందని ప్రభుత్వం చెబుతోంది. విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉండటం వల్ల పరిశ్రమల విస్తరణకు అవకాశం ఉందని, దీని వల్ల ఉపాధి కూడా కలుగుతుందని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం ట్రూఆఫ్ ఛార్జీల వల్ల ప్రజలపై విద్యుత్ భారం వేసిందని, తమ ప్రభుత్వమే ఆ బకాయిలను భరిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.

### పండుగ వేళ.. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ గుడ్ న్యూస్..

తెలంగాణలోని.. ప్రభుత్వ ఉద్యోగులందరికీ 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమాను అందుబాటులోకి తీసుకువస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి చేర్చే ప్రభుత్వ ఉద్యోగులు.. తమ కుటుంబ సభ్యులుగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం భావిస్తుందని వివరించారు. 1.02 కోట్ల ప్రమాద బీమాకు సంబంధించిన ప్రక్రియను అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్రంలోని ప్రముఖ బ్యాంకర్లతో సంప్రదింపులు ముగిసినట్టు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షమమే ధ్యేయంగా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో ఉన్న బకాయిలను సైతం ప్రతి నెల క్రమం తప్పకుండా దశలవారీగా విడుదల చేస్తూ వస్తున్నామని ఆ ప్రకటనలో వివరించారు. ఉద్యోగులకు ప్రమాద బీమాకు సంబంధించి ఇప్పటికే సింగరేణి, ట్రాన్స్ కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, జెన్ కో పరిధిలోని ఉద్యోగులందరికీ కోటికి పైగా ప్రమాద బీమాను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం చొరవతో చేపట్టిన కోటి రూపాయలకు పైగా ప్రమాద బీమా కార్యక్రమంతో ఇప్పటికే సింగరేణిలో 38,000 మంది రెగ్యులర్ ఉద్యోగులు వీరితోపాటు విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 71,387 మంది ఉద్యోగులకు ప్రమాద బీమా అందుబాటులోకి తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇదే తరహాలో ప్రభుత్వ ఉద్యోగులకు సైతం 1.02 కోట్ల ప్రమాద బీమాను అమల్లోకి తీసుకు వస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో 5.14 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కుటుంబాలకు లబ్ది చేకూరనుంది.




# పోలవరం-నల్లమల సాగర్‌కు నిధులివ్వండి

(మొదటిపేజీ తరువాయి) సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బడ్జెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. "విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం చేయండి. రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలి. 2026 ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు. దీనిలో భాగంగా.. రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హార్టి కల్చర్ కేంద్రంగా మారుతుంది. గతేడాది కేంద్రం అందించిన రూ.15 వేల కోట్లతో అమరావతి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. కేంద్ర నిధులకు తోడు.. హడ్కో, నాఫెడ్ ఏజెన్సీల నుంచి లభించే నిధులు రెండో దశలో కూడా అందేందుకు తోడ్పాటు అందించాలి. పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ.40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ.58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలి" అని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.



# 11న 189వ నగర సంకీర్తన

గాయత్రి వార్తలు
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఆదివారం ఉదయం 6-15 గంటలకు పట్టణంలోని మహీంద్రా కాలనీ శ్రీ వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో 189వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు ఒక ప్రకటన లో తెలిపారు. హరేకృష్ణ మహామంత్ర జపం, శ్రీల ప్రభుపాదుల వారి ప్రార్ధన, శ్రీ కృష్ణ కీర్తనలు, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యుల ద్వారా సత్సంగ ప్రవచనం, శ్రీ లక్ష్మీ నరసింహ హారతి అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వారు వివరించారు. భక్తులు తమతోపాటు కుటుంబ సభ్యులతో పాల్గొని సంకీర్తన కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు




## హన్మంత్ రావు పాటిల్ ను మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ నాయకులు రాయికోటి నర్సిములు

గాయత్రి వార్తలు
ఈ రోజు ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ హన్మంత్ రావు



పాటిల్, యువ నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్ కలసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయికోటి నర్సిములు... ఝరాసంగం లోని హన్మంత్ రావు పాటిల్ గెస్ట్ హౌజ్ లో మర్యాద పూర్వకంగా కలసి సన్మానం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో కలిసిన సందర్భంగా ఈ సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మంత్ రావు పాటిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే పలు అభివృద్ధి పనులు సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, కొల్లూర్ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, డప్పుర్ సంగమేష్, శ్రీకాంత్ రెడ్డి, జాన్ శ్రీకాంత్,అంబేద్కర్, డప్పూర్ హరి తదితరులు ఉన్నారు.

## ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం ఇందిరమ్మ బ్యాగుల పంపిణీ కార్యక్రమం

గాయత్రి వార్తలు



ఝరా సంఘం మండలంలోని బొప్పన్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం సన్నబియ్య కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తోంది; ఇది సాధారణంగా రేషన్ షాపులలో దొడ్డు బియ్యం నంలో లభిస్తుంది, దీనిని అని కూడా అంటారు, ఆరోగ్య ప్రయోజనాల కోసం మరియు ప్రజలకు మెరుగైన నాణ్యత అందించడం దీని ఉద్దేశ్యం.ఇందిరమ్మ సన్న బియ్యం బ్యాగుల పంపిణీ" అంటే తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యంతో పాటు, ఇందిరమ్మ హామీలకు సంబంధించిన వివరాలతో కూడిన పర్యావరణహిత బ్యాగులను పంపిణీ చేయడం. ఇది ప్రజలకు మంచి నాణ్యమైన బియ్యం అందించడం, దొడ్డు బియ్యం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసం ప్రారంభించబడింది, దీనితో పేదలందరూ సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమృత్ ఉప సర్పంచ్ రాములు డీలర్ సత్తార్ మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ షకిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులను పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## నరసరావుపేట మండలం పమిడిపాడులో శనివారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు.



డిఎస్పీ హనుమంతరావు పర్యవేక్షణలో ఈ సోదాలు జరిగాయి. గ్రామంలోని ప్రతి ఇల్లు, ప్రతి వీధినీ జల్లెడ పట్టిన పోలీసులు.. సరైన పత్రాలు లేని పలు వాహనాలను, అనుమానాస్పదంగా ఉన్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ తనిఖీలు చేపట్టామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డులో ప్రజాకవి సత్యం గౌడ్‌కు స్థానం

గాయత్రి వార్తలు
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతి అధ్యక్షుడు, ప్రజాకవి, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, తత్వవేత్త, ఆధ్యాత్మిక విశ్వ గురువు డాక్టర్ నాగుల సత్యం గౌడ్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ఆయన సామాజిక, ఆధ్యాత్మిక సేవలు, సాహిత్య రచనలను గుర్తించిన ఇంటర్నేషనల్ యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ సత్యం గౌడ్‌ను అవార్డుకు ఎంపిక చేసింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మెయిన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ



అవార్డును ఘనంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ చైర్మన్, తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ కోలేటి దామోదర్ గుప్తా హాజరయ్యారు. పలు సంస్థల వ్యవస్థాపకుడు కదిరి వెంకట రమణారావు, డాక్టర్ శివ నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీరామ్ తదితరులు సత్యం గౌడ్‌కు పట్టు శాలువా కప్పి, మెడల్ ధరింపజేసి, బొకే అందజేసి, సన్మాన పత్రంతో పాటు యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సత్యం గౌడ్ ఆధ్యాత్మిక సేవలు, రచనలు, సామాజిక కార్యక్రమాలు వెలకట్టలేనివని అన్నారు. అపారమైన జ్ఞానం కలిగిన వ్యక్తిగా ఆయన సమాజానికి చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆధ్యాత్మిక విలువలపై అనర్గళంగా మాట్లాడే శక్తి కలిగిన వ్యక్తిగా సత్యం గౌడ్ సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నారని ప్రశంసించారు. అనంతరం సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మనసును అదుపులో పెట్టుకుని, నిర్మలమైన మనస్సుతో ప్రశాంత జీవితం గడపాలని సూచించారు. వ్యక్తిగత స్వార్థాన్ని విడనాడి, లోక కళ్యాణమే లక్ష్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులే సమాజం, దేశానికి మూలస్తంభాలని పేర్కొంటూ, వారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి నవసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల వ్యవస్థాపకులు, సామాజికవేత్తలు, గురువులు, కవులు, రచయితలు, డాన్స్ మాస్టర్లు, టీవీ సీరియల్ ఆర్టిస్టులు, నటులు, నృత్య కళాకారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ చొరవతో అనాధ పిల్లలకు జ్ఞానవిహారం..

**- సాలార్జంగ్ మ్యూజియం సందర్శనతో సృజనాత్మకతకు వెలుగులు**

గాయత్రి వార్తలు
కామారెడ్డి జిల్లా బాలసదనంలో నివసిస్తున్న 65 మంది అనాధ పిల్లలకు జ్ఞానంతో కూడిన అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పిల్లల్లో సృజనాత్మకత, చరిత్ర, కళలు, సంస్కృతి మానవ పరిణామానికి సంబంధించిన అంశాల పై రియల్-లైఫ్ క్లాస్‌రూమ్ అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని ప్రఖ్యాత సాలార్జంగ్ మ్యూజియానికి ఒక



రోజు విద్యా విహారయాత్రను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిన్న (తేదీ: 10-01-2026) 65 మంది అనాధ పిల్లలను సాలార్జంగ్ మ్యూజియానికి పంపించడం జరిగింది. మ్యూజియంలో ప్రదర్శించబడిన అపురూపమైన చారిత్రక కళాఖండాలు, రూపకళా వస్తువులు, పురాతన వస్త్రాలు, ఆయుధాలు, శిల్పకళా నమూనాలు పిల్లలను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్శన ద్వారా పిల్లలు భారతదేశం, ప్రపంచ చరిత్రకు సంబంధించిన విలువైన అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం పొందారు. మ్యూజియం సందర్శన అనంతరం పిల్లలకు సాలార్జంగ్ మ్యూజియం మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో రుచికరమైన భోజనంతో పాటు బహుమతులను కూడా అందజేశారు. మ్యూజియం సిబ్బంది పిల్లలకు ప్రతి గ్యాలరీ గురించి వివరంగా తెలియజేస్తూ, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి విద్యా విహారయాత్రలు పిల్లల్లో సానుకూల పరిశీలన దృక్పథన్ని పెంపొందించడమే కాకుండా, ఆవిష్కరణ భావనకు బీజం వేస్తాయి. రూపకళా వస్తువులను ప్రత్యక్షంగా చూడడం ద్వారా వారి ఆలోచనా శక్తి విస్తరిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహిస్తాం" అని పేర్కొన్నారు. ఈ విద్యా విహారయాత్ర అనాధ పిల్లలకు కేవలం ఒక ప్రయాణమే కాకుండా, వారి జీవితాల్లో జ్ఞానం, ప్రేరణ ఆశను నింపిన ఒక మధుర అనుభవంగా నిలిచింది.

# 13న కరీంనగర్ కు వెలిచాల రాజేందర్ రావు రాక

**- అల్గునూరు చౌరస్తా నుంచి భారీ ర్యాలీ ఘన స్వాగత కార్యక్రమం**

గాయత్రి వార్తలు
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు మొట్టమొదటిసారిగా ఈ నెల 13వ తేదీన మంగళవారం కరీంనగర్ రానున్నారు. అలుగునూరు చౌరస్తా వద్ద మంగళవారం ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాల నాయకులు ముఖ్యులు, అభిమానులు వెలిచాల రాజేందర్ రావుకు ఘన స్వాగతం పలుకనున్నారు. అనంతరం వారితో కలిసి భారీ ర్యాలీ మధ్య వెలిచాల రాజేందర్ రావు గీత భవన్ చౌరస్తా వద్దకు చేరుకుంటారు. అక్కడ జరిగే సంబురాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1:00గంటకు డిసిసి కార్యాలయంలో రాజేందర్ రావు ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, నగర



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నేత ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు మాజీ ఎమ్మెల్యేలు వివిధ నామినేటెడ్ హొదాల్లోని నాయకులు ముఖ్య నేతలు. బ్లాకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు.. అనుబంధాల సంఘాలు అనుబంధ విభాగాల అధ్యక్షులు.. నాయకులు.. రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ ప్రతినిధులు జిల్లా కార్యవర్గ సభ్యులతోపాటు కాంగ్రెస్ నాయకులు..పలువురు నేతలు హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు కార్యకర్తలు వెలిచాల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వెలిచాల ప్రజా కార్యాలయం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# పెద్దాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ప్రారంభోత్సవం:

**- అల్లం బాల కిషోర్ సేవా చూపుకు స్ఫూర్తిగా**

గాయత్రి వార్తలు
ఆత్మకూర్ మండలం పెద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన పెద్దాపూర్ ప్రీమియర్ లీగ్ (పి.పి.ఎల్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,



సేవాభావనకు ప్రతీక అయిన అల్లం బాల కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పి.పి.ఎల్ ఆర్గనైజర్స్ కమిటీ వారి మర్యాదపూర్వక ఆహ్వానానికి స్పందించిన ఆయన, యువత క్రీడాభ్యాసానికి ఉద్దేశంతో రూ.25,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పి.పి.ఎల్ ఆర్గనైజర్స్ బత్తిని వంశీ గౌడ్, లేకెడే శివరామ్, వేల్పుల సురేష్, జిల్లాపెల్లి శివ, ఆకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మొగిలిచర్ల ప్రీమియర్ లీగ్ (ఎం.పి.ఎల్--4) క్రికెట్ టోర్నమెంట్ కోసం కూడా ఆయనను ఆహ్వానించి, ప్రత్యేకంగా రూపొందించిన టీ-షర్ట్ ఆవిష్కరణ జరిగింది. గ్రామీణ యువతలో క్రీడలపై ఆసక్తిని పెంచుతూ, క్రీడలను జీవనశైలిగా మలచే ఆయన సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని క్రీడాభిమానులు, నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఫోటో ఫన్ సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పర్వదినం13న టేక్మాల్ లో పతంగుల పోటీలు!

ఫోటో ఫన్ సంస్థల అధినేత షేక్ మజ్జార్ వెల్లడి. టేక్మాల్ 11జనవరి:- సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కారించుకొని మండల కేంద్రమైన టేక్మాల్ పట్టణంలో ఈ నేల 13వ తేదీ ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఫోటో ఫన్ సంస్థల ఆధ్వర్యంలో పతంగుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫోటో ఫన్ సంస్థల అధినేత,



జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కమిటీ చైర్మన్ షేక్ మజ్జార్ తెలిపారు. ఫోటో ఫన్ సంస్థల యాజమాన్యం షేక్ మజ్జార్, షేక్ మక్సూద్ (బాబా) షేక్ ఆసీఫ్ ఆద్వర్యంలో పతంగుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పతంగుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి ఐదు వేల రూపాయలు, రెండో బహుమతి మూడు వేల రూపాయలు, మూడవ బహుమతి రేండు వేల రూపాయలు నగదు బహుమతి ఉంటుంది అని అన్నారు. పతంగుల పోటీలను టేక్మాల్ మేజర్ గ్రామా పంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్,ఉప సర్పంచ్,పాలక వర్గం సభ్యులు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ రమేష్, సీనియర్ నాయకులు సుబేదార్ మాన్ కిషన్,ఆకుల పల్లి పాపయ్య భక్తుల కిషోర్ ఆద్వర్యంలో ఎంపిక జరుగుతోంది అని తెలిపారు. ఈ పతంగుల పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని షేక్ మజ్జార్ కోరారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, జూదం, నిషేధిత ఆటలపై కఠిన చర్యలు.

గాయత్రి వార్తలు

ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులతో ప్రశాంతంగా జరుపుకోవాలి సంక్రాంతి వేళ ప్రత్యేక నిఘా పెరపాడు ఎస్సై జి. గిరిబాబు.సంక్రాంతి పండుగను శాంతియుతంగా, సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎస్సై గిరిబాబు ప్రజలను కోరారు. పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ. బి. కృష్ణారావు, ఆదేశాల మేరకు, సత్తనపల్లి డీఎస్పీ ఎం. హనుమంతరావు, పర్యవేక్షణలో, క్రోసూరు, సీఐ సురేష్ బాబు, సూచనలతో సంక్రాంతి పండుగ సందర్భంగా పెదకూరపాడు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.సంక్రాంతి రోజుల్లో కోడి పందాలు, జూదం, గుండాట వంటి నిషేధిత ఆటలు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై జి. గిరిబాబు హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు మండల పరిధి అంతటా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.నిర్మానుష ప్రాంతాలు, పొలాలు, గ్రామ శివార్లలో నిషేధిత ఆటలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. అవసరమైతే ప్రత్యేక పోలీస్ బృందాలతో దాడులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత బైక్ రైడింగ్ లు కోడి పందాలు, జూదం వంటి చట్ట వ్యతిరేక అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. ఇవి కుటుంబాలను, సమాజాన్ని నష్టపరిచే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా ఎస్సై ప్రజలకు తెలిపారు.అదేవిధంగా మద్యం సేవించి అల్లరి సృష్టించే అసాంఘిక శక్తులపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి సెలవుల్లో విహారయాత్రలకు వెళ్లే వారు తమ వివరాలను సమీప పోలీస్ స్టేషన్‌కు ముందుగానే తెలియజేయాలని సూచించారు.ఇది భద్రతా పరంగా ఎంతో ఉపయోగకరమని తెలిపారు.పెదకూరపాడు మండల పరిధిలో ఎక్కడైనా కోడి పందాలు లేదా నిషేధిత ఆటలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని పెదకూరపాడు ఎస్సై 2 అల్లూరి చిన్న రెడ్డి ప్రజలను కోరారు. ప్రజల



సహకారంతోనే పండుగను ప్రశాంతంగా నిర్వహించవచ్చని, పోలీస్ శాఖ ప్రజల భద్రతకే ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పెదకూరపాడు ఎస్సై జి.గిరిబాబు స్పష్టం చేశారు ...

# ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా పేరేచర్ల గోపి నియామకం.

గుంటూరు జనవరి 11 గాయత్రి వార్తలు





అమరావతి మండలం ఉంగుటూరు గ్రామానికి చెందిన పేరేచర్ల గోపి కి భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కన్వీనర్ గా జిల్లా అధ్యక్షులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మిత్రులు గోపికి అభినందనలు తెలిపారు.ఓబీసీ మోర్చా రాష్ట్ర అదేక్షులు రొంగల గోపి శ్రీనివాస్ ఆదేశానూసరం గుంటూరు జిల్లా అధ్యక్షులు తురక రామారావు అధ్యక్షుతన తొలితరం స్వాతంత్ర సమరయోధులు శ్రీశ్రీ వడ్డే ఓబన్న 219 జయంతి కార్యక్రమాన్ని ఆదివారం గుంటూరు జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం వాజ్పేయి భవనం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తురక రామారావు కోశాధికారి కసినన బోయిన శ్రీనివాసరావు, ఐటీ సెల్ కన్వీనర్ జూపల్లి ఆదిత్య, సోషల్ మీడియా కన్వీనర్ పేదచర్ల గోపి, మీడియా కన్వీనర్ వంకాయలపాటి మోహన్ బాబు, కార్యవర్గ సభ్యులు ఎనుముల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కటిగా సిద్ధం అవుదాం మళ్ళీ అధికారం సాధిద్దాం

గాయత్రి వార్తలు

2029 లో మళ్ళీ మన వై యస్ ఆర్ సీపీ ప్రభుత్వం అధికారం లోకి రావడానికి మనం అందరం ఒక్కటిగా సిద్ధం అవ్వాలని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావుఅన్నారు. పల్నాడు జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ, మండల సంస్థా గత కమిటీలు త్వరితగతిన ఏర్పాటు చేయాలనీ కోరారు. ఎన్నో పథకాలు, అభివృద్ధి చేసినప్పటికి పార్టీ కార్యకర్తలలో ఉత్తేజం లేకపోవడం వలన విజయాన్ని సాధించలేకపోయామన్నారు. కార్యకర్తల బలోపేతానికి ఈ కమిటీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పార్టీ కష్టకాలంలో పని చెసే ప్రతీ కార్యకర్తకు రానున్న కాలంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి







గుంటూరు జిల్లా పార్టీ టాస్క్ పోర్స్ అధ్యక్షులు ు జీ = సుధాకర్ బాబు నర్సరావుపేట పార్లమెంటరీ పరిశీలకులు పూనూరు గౌతమ్ రెడ్డి , మాజీ మంత్రి విడుదల రజని సత్తెనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పెదకూరపాడు నియోజకవర్గం పరిశీలకులు యెనుమల మురళీధర్ రెడ్డి మరియు నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 9:00 వరకు కరెంటు కోత.

పెదకూరపాడు జనవరి 11 గాయత్రి వార్తలు



విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని లింగంగుంట్ల, పెదకూరపాడు, పొడపాడు, ముసాపురం, పాడిబండ్ల,వరగాని గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు కరెంటు కోత ఉంటుందని ఏఈ రామకృష్ణ తెలిపారు. మరమ్మతుల కారణంగా మీ అసౌకర్యం జరుగుతుందని వినియోగదారులు గమనించి విద్యుత్ అసౌకర్యానికి సహకరించాలని ఏఈ రామకృష్ణ కోరారు.

# చలిలో ఫుట్పాత్ పక్కన నిద్రిస్తున్న యాచకునిపై దుప్పటి కప్పుతున్న స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ ఉపసంచాలకులు వెంకట సుబ్బారావు

**- ప్రతి ఒక్కరు సాయం చేసే గుణం కలిగి ఉండాలి**

పెదకూరపాడు,జనవరి 11 గాయత్రి వార్తలు

ప్రతి వ్యక్తి మానవత్వంతో ఎదుటివారికి సహాయం చేయాలనే సంకల్పం ఉండాలని గజగజ ఒనికిస్తున్న చలి నుండి రక్షణకు దుప్పట్లు ఎంతో ఉపయోగపడతాయని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ ఉపసంచాలకులు,రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ముఖ్య ఆర్థిక అధికారి కొర్లకుంట వెంకట సుబ్బారావు అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో చలితో నిర్భాగ్యులు,అనాథలు యాచకులు,సాధువులు వంటివారు ఎవరు ఇబ్బంది పడకూడదని శనివారం అర్ధరాత్రి తర్వాత గుంటూరు ప్రభుత్వ వైద్యశాల,రైల్వే స్టేషన్,మార్కెట్,నాజ్ సెంటర్,ఆర్టిసి బస్టాండ్ సెంటర్ల సమీపంలోని ఫుట్పాత్లపై కప్పుకునేందుకు దుప్పట్లు లేకుండా నిద్రిస్తున్న వారిపై దుప్పట్లు కప్పి,లేనివారికి దుప్పట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా సుబ్బారావు





మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం సీనియర్ ఆఫీస్ అసిస్టెంట్ బి వి ఎస్ వరప్రసాద్ మాట్లాడుతూ ఎటువంటి ఆధారం లేని వారికి దుప్పట్లు ఎంతో ఉపయోగకరమన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి ప్రతినిధులు దాసరి విజయ్ బెన్నిబాబు,సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు,చెన్నంశెట్టి బాజి,గుడిపూడి సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.


# వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ర్యాలీ


గాయత్రి వార్తలు



బ్రిటిష్ వలస పాలకుల ఆగడాలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు గెరేల్లాయోధులు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. 1857 సిపాయిల తిరుగుబాటుకు దశాబ్దం ముందే బ్రిటిష్ సామ్రాజ్యవాద పునాదులను వణికించిన మహోద్వాల విప్లవ తెలుగుగడ్డపై ఉద్భవించింది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వన్నెముకల నిలిచిన సర్వ ఆయన సాధించిన అలుపెరిగిన పోరాటం చారిత్రిక నేపథ్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మల్లెల శివశంకర్ ముంజ శ్రీనివాసరావు తన్నీరు శ్రీనివాసరావు కోవూరు వెంకటేశ్వరరావు దుర్గా నాని ఓర్సు సత్యబాబు చల్ల కుమార్ తన్నీరు పోతురాజు దుర్గా శివాజీ వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బియ్యం అక్రమంగా తరలిస్తున్న రేండు వాహనాలు స్వాధీనం, 6 టన్నుల బియ్యం పట్టివేత,







గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టే చర్యల్లో భాగంగా టాస్క్ ఫోర్స్ బృందం పలు ప్రాంతాలలో దాడులు నిర్వహించి, మూడు పీడీఎస్ రైస్ వాహనాలను స్వాధీనం చేసుకుంది.1 ఈ రోజు అర్ధరాత్రి 12:30 గంటలకు, నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏటుకూరు గ్రామపంచాయతీ -- భారత్ పెట్రోల్ బంక్ వద్ద నెంబర్ లేని టాటా విన్గా వాహనంలో పీడీఎస్ రైస్ బ్యాగులు నింపి పార్క్ చేసి ఉన్నట్లు సమాచారం అందింది.ఆ సమాచారం మేరకు పెట్రోల్ బంక్ లో నిలిపి ఉన్న ాూ39 ్గ 5164 అనే వాహనాన్ని వాహనం వద్ద ఎవరూ లేరుతనిఖీ నిర్వహించి, అందులోని మొత్తం 2.5 టన్నులు (50 కేజీలవి, 50 బస్తాలు) బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం వాహనాన్ని నల్లపాడు పోలీస్ స్టేషన్ రక్షక్ వారికి అప్పగించడం జరిగింది.2)నిన్న రాత్రి 10:30 గంటలకు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాడీపేట 5/18 లైన్ వద్ద పీడీఎస్ రైస్ అక్రమ రవాణా జరుగుతోందని టాస్క్ ఫోర్స్ బృందానికి సమాచారం అందింది.ఆ సమాచారాన్ని తెలియపరచి, టాస్క్ ఫోర్స్ ఆదేశాల మేరకు రైడ్ నిర్వహించి ాూ39 ఔూ 9402 అనే వాహనాన్ని, వాహన డ్రైవర్ పాలేటి.నాగరాజును అదుపులోకి తీసుకుని, వాహనంలో ఉన్న మొత్తం 3.5 టన్నులు(50 కేజీలవి, 70 బస్తాలు) స్వాధీనం చేసుకోవడం జరిగింది.తదుపరి విచారణ నిమిత్తం వాహనాన్ని పట్టాభిపురం పోలీస్ స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని గుంటూరు జిల్లా పోలీస్ ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయండివైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ నాయకులు

గాయత్రి వార్తలు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లాస్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి సంబంధించి నరసరావుపేటలోని పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు పూనూరు గౌతమ్ రెడ్డి, పల్నాడు జిల్లా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు టీ జె సుధాకర్ బాబు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కందుల రవీంద్రారెడ్డి, పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి నివాస్ రెడ్డి మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మతి విడుదల రజని, పెదకూరపాడునియోజకవర్గ సమన్వయకర్త నంబూరి శంకర్రావు సత్తనపల్లి నియోజకవర్గంగజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి గ జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర, జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా సంసాగత కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు పార్టీ చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని గ్రామాలు వార్డులలో పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని,తద్వారా పార్టీని బలోపేతం చేయాలనిచేయాలని తెలియజేశారు.

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.